విశాలాంధ్ర కృష్ణా జిల్లా

భూహక్కు పత్రాల పంపిణీకి చర్యలు

విశాలాంధ్ర-కూచిపూడి : జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష లో భాగంగా మొవ్వ మండలంలో రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో భూ హక్కు పత్రాలు (పట్టాదారు పాస్ పుస్తకాలు) త్వరలో పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టారని శుక్రవారం తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు. మండలంలో 17 రెవిన్యూ గ్రామాలలో తొలిగాజగనన్న శాశ్వత భూహక్కు మరియుభూరక్ష డ్రోన్ సర్వే11 గ్రామాల్లో పూర్తి అయిందని, వీటిల్లో ఐదు రెవెన్యూ గ్రామాలైన బార్లపూడి, అవురిపూడి, చినముత్తేవి, అయ్యంకి, పెదసనగల్లు లలో రీ సర్వే పూర్తి అయినట్లు వివరించారు. వీటిల్లో బార్లపూడి, అవురిపూడి గ్రామాలకు పట్టాదారు పాస్ పుస్తకాలు (భూహకుపత్రాలు) విడుదలైనాయని వివరించారు. బార్లపూడి గ్రామంలో 178, అవురుపూడి గ్రామంలో 624 భూ హక్కు పత్రాలు వచ్చినాయని, ఆయా గ్రామాల వీఆర్వోలు ఎం ఖాసిం(కూచిపూడి), కొలుసు శ్రీనివాసరావు(అవురిపూడి) ఆయా గ్రామాలలోని రైతుల నుంచి ఈకేవైసీ వేలిముద్రలు సేకరిస్తున్నారని చెప్పారు. జిల్లా అధికారుల సూచనలను అనుసరించి త్వరలో ఆయా రైతులకు వాటిని అందజేయగలమని తహశీల్దార్ తెలిపారు.

మండలంలో స్వచ్ఛతాహి కార్యక్రమాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు ఈనెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుప తలపెట్టిన భాగంలోనే మండలంలోని అన్ని గ్రామాలలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయుట, రోడ్లమీద నీరు నిల్వ లేకుండా చూచుట, డ్రైనేజీ పూడిక తీయుట, వ్యక్తిగత శుభ్రత పాటించాలని ప్రజలకు వివరించుట, పిచ్చి మొక్కలు నిర్మూలన, తదితర అంశాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు మండల ఈవోపీఆర్డి వంగా శ్రీనివాస్ (వంశీ) ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి మాట్లాడుతూ భూషణ గూళ్ళ, అప్పికట్ల, వానపాముల, వెంట్రప్రగడ, యలమర్రు, జువ్వనపూడి, చిన్న పారుపూడి, గ్రామాలలో గత రెండు రోజులుగా అవగాహన కల్పిస్తూ, పనిచేయిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సాగర్రాణి, శ్రీనివాస్, నరేష్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

విశాలాంధ్ర-పెదపారుపూడి : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం జరిగిందని యలమర్రు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజులలో సిపిఎస్ రద్దు చేస్తామని ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీలు ప్రభుత్వం మర్చిపోయిందని అన్నారు. అధికారం వచ్చి 4 సంవత్సరాల తర్వాత ఇప్పుడు జిపిఎస్ అనే కొత్త విధానాన్ని ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలు వ్యతిరేకిస్తున్న కూడా బలవంతంగా ప్రభుత్వం అంగీకరింప చేయడం ఉద్యోగ వర్గాలను మోసం చేసినట్లుగా భావించవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ, యుటిఎఫ్ మండల బాధ్యులు వి సాంబశివరావు, ఉపాధ్యాయులు పి అంబేద్కర్, వి పద్మావతి, ఎస్ కరుణకుమార్, ఎంహెచ్ బేగ్, పీఎం సోమేశ్వరరావు, జి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'పది'లో నూరుశాతం ఉత్తీర్ణతకి కృషి చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : 2023-24 విద్యాసంవత్సరానికి వచ్చే ఏడాది ఏప్రిల్ నెలలో నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో నూరు శాతం ఉత్తీర్ణతకు ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సమిష్టిగాకృషి సల్పాలని కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారిణితహెరా సుల్తానా సూచించారు. ఆమె మచిలీపట్నం డివిజన్ విద్యాధికారి యు వి సుబ్బారావు తో కలిసి మొవ్వ శ్రీ మండవకనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుతో సమావేశం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులపై శ్రద్ధ పెట్టి ఇప్పటినుంచే పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. పాఠశాలలో నిర్వహించే పరీక్షలలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సి, డి గ్రేడ్ విద్యార్థులను ఏ,బి గ్రేడులస్థాయిలోకి వచ్చే విధంగా చదువుపై ఆసక్తి కలిగే విధంగావిద్యాబోధన చేయాలని వారిపై ఆయా సబ్జెక్ట్ టీచర్లు సైతం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మొవ్వ, కూచిపూడి, చినముత్తేవి, నిడుమోలు, కాజ, కోసూరు, పెదముత్తేవి, పెదసనగల్లు, భట్లపెనుమర్రు జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతోపాటు మండల విద్యాశాఖ అధికారులు ఎన్. శివశంకరరావు (1), కే శ్రీలక్ష్మి (2) లు, సిఆర్పిలు పాల్గొన్నారు.

ట్యాబ్స్ పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు టాబ్స్ ఉచితంగా పంపిణీ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఆ టాప్స్ వాడే విధానం కొరకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఒకరోజు శిక్షణ ఇవ్వటం జరిగిందని ఎంఈఓలు శ్రీనివాస్, సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ పెదపారుపూడి, నందివాడ మండలంలోని ఎంఈఓలు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక నిపుణులు శివాజీ, దావూద్ ఇబ్రహీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'సర్వేలో ఆరోగ్య సిబ్బంది

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి సచివాలయ పరిధిలోని గ్రామాలలో అక్టోబరు 4వ తేదీన నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంకోసం ముందుగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం వైద్య పరీక్షలు చేశారు.

1టౌన్ సీఐ శ్రీనివాసరావుకు ఆర్కే సత్కారం

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల వన్ టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన కె. ఇంద్ర శ్రీనివాసరావును జనసేన నాయకులు డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) పుష్పగుచ్ఛం అందజేశారు. శుక్రవారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో జనసేన నాయకుడు తన అనుచరులతో 1టౌన్ సిఐ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా ఆర్కె మాట్లాడుతూ 1టౌన్ పరిధిలో ఉన్న పేదలకు సత్వరం న్యాయం అందించేల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనే అయప్ప, తదితరులు పాల్గొన్నారు.

'ఎనీమియా ఫ్రీ కృష్ణా'గా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : రక్తహీనత లేని సమాజ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని, కోవిడ్-19 సమయంలో ఎంత అప్రమత్తంగా, శ్రద్ధాశక్తులతో, బాధ్యతగా విధులు నిర్వహించారో అదే మాదిరిగా వైద్యాధికారులు కృషిచేసి 'ఎనీమియా ఫ్రీ కృష్ణా'గా జిల్లాను తీర్చిదిద్దాలని కలెక్టర్ పి. రాజాబాబు కోరారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశంలో భాగంగా మహిళల్లో రక్తహీనత తగ్గించేందుకు తీసుకోవలసిన చర్యలపై (ఎనీమియా రిడక్షన్) వర్క్ షాప్ నిర్వహించారు. తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ గీతాబాయి మాట్లాడుతూ, ఇటీవల తమ శాఖ నిర్వహించిన యాదృచ్ఛిక సర్వే వివరాల ప్రకారం, కృష్ణాజిల్లాలో 650 మంది రక్తహీనత లోపంతో ఉన్నారని, వారిలో 132 మందికి ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం అందజేసి ఆ లోపాన్నీ సవరించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ, రక్తహీనత లేని సమాజ నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. గర్భిణీ స్త్రీల హిమోగ్లోబిన్ శాతాన్ని గుర్తించి అవసరమైన పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన వారికి కల్పించాలని సూచించారు. బాలింతలు, చిన్నపిల్లలు బరువు తక్కువ ఉండడం, చురుకుదనం, ఎదుగుదల లోపం శాతాన్ని తగ్గించడానికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా వారికి సరైన పోషకాహారాన్ని అందించాలన్నారు. 18 సంవత్సరాల లోపు జరిగే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలుంటాయని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. భోజన అనంతరం కాఫీలు టీ వంటి పానీయాలు తాగడం ద్వారా ఐరన్ లోపం కలుగుతుందని, నిమ్మరసం పిండిన నీటితో ఐరన్ మాత్రలు తీసుకోవడం మంచిదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో విద్యార్థులు, మహిళల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించాలని,వయసు తగిన ఎత్తు,బరువు లేని పిల్లలను గుర్తించి పోషకాహార లోపాన్ని నివారించాలని, గర్భిణీ మహిళల్లో రక్తహీనతను తగ్గించి జిల్లాలో మాతృ మరణాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పర్యవేక్షణతో కూడిన అనుబంధ ఆహారం, రక్తహీనతను తగ్గించే తదితర అంశాలపై సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు విస్తృతంగా పర్యవేక్షించాలన్నారు. పౌష్టికాహార లోపం గల పిల్లలు,గర్భిణులను గుర్తించి అవసరమైన ప్రోటీన్లు అందించాలని కలెక్టర్ పి. రాజబాబు తెలిపారు. వయసుకు తగిన బరువు, ఎత్తులేని వారిని తగ్గ ఎత్తు లేని వారిని మిషన్ మోడ్‌లో ప్రత్యేక కార్యక్రమం కింద న్యూట్రిషన్ భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. జన్యుపరమైన లోపాలను గుర్తించి అంగన్‌వాడీ, పాఠశాలల ద్వారా పౌష్టికాహారాన్ని అం దించాలన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ వారు గర్భిణీ మహిళల్లో రక్తహీనత శాతాన్ని కొంతమేరకు నమోదు చేశారని, వాటిని అంగన్వాడీ కార్యకర్తల ద్వారా పునః పరిశీలించాల్సిందిగా సూచించారు. కృష్ణాజిల్లాలో ఏ గ్రామంలోనూ రక్తహీనతతో బాధపడే గర్భిణీలు ఉండకూడదని సూచించారు. పిల్లల ఆరోగ్య స్థితిగతులు, మహిళల ఆరోగ్యం, ప్రసవాలు, పారిశుధ్య అంశాలపై చర్చించి పనులను చేపట్టాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కు రక్తహీనతతో బాధపడే బాలికలు మహిళల వివరాలు అందజేసి వైద్య సంరక్షణలో వారు ఉండేలా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో రక్తహీనతగూర్చి బాలికలకు మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కళాజాతాలు, చిన్ని లఘు నాటికలు ప్రదర్శించాల న్నారు. రక్తహీనత నివారణ సమాచారం కరపత్రాలు, పోస్టర్లు, వీడియో సందేశాలు రూపొందించి వాటిని విస్తృతంగా ప్రజల్లో చేరుకునేలా ప్రచారం చేయాలన్నారు. దాదాపు 2 గంటలకు పైగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వైద్య ఆరోగ్య సిబ్బందికి పలు అంశాలపై శిక్షణ, అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్, డి ఎంహెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ, డివైఈవో సుబ్బారావు, పలువురు మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

నిఘా నీడలో 'అయ్యంకి'

ఐనంపూడి మురుగు కాలవ కట్టపై అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అయ్యంకి గ్రామంలో గురువారం జరిగిన భార్యాభర్తలహత్యల సంఘటనతో అప్రమత్తమైన పోలీసులు ముందు జాగ్రత్తగా శుక్రవారం గస్తి నిర్వహించారు.. ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించిన వీరంకి వీర కృష్ణ, వరలక్ష్మి లజంట హత్యల సంఘటనలో వీర కృష్ణ తమ్ముని భార్య స్వర్ణ, కుమారులు గణేష్, లోకేష్, భువనేష్ హత్య చేసి పరారీ లో ఉండడంతో పోలీస్ గురువారం సాయంత్రం నుంచి బృందాలు పట్టుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. 2012లో ముగ్గురు అన్నదమ్ముల తండ్రి, హతుని తమ్ముడు వీరంకి పూర్ణచంద్రరావు హత్య కు గురవడంతో వీరి కుటుంబం అమ్మమ్మ గారి ఊరైన చల్లపల్లి మండలం నడకుదురికి తరలి వెళ్లినట్టు సమాచారం. అక్కడినుంచి గుంటూరు జిల్లాలో నివాసమున్నట్లుగా గ్రామస్తులు ద్వారా తెలిసింది. ఈ దశలో పోలీసులు బృందాలు హంతకుల బంధువుల వద్ద సైతం నిఘా ఏర్పాటు చేసినట్లు వారిని సైతం విచారిస్తున్న ట్లం విశ్వసనీయ సమాచారం. గుడివాడ డి.ఎస్.పి శ్రీకాంత్ పర్యవేక్షణలో పామర్రు సిఐ ఎం వెంకటనారాయణ సూచనలతో కూచిపూడి ఎస్సై డి సందీప్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా ఏఎస్ఐ సయ్యద్ అక్రం, కానిస్టేబుల్ విక్రమ్ తదితరులు గ్రామంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉదయం నుంచి పరిశీలించారు. ఇదిలా ఉండగా హత్యకు గురైన వీర కృష్ణ వరలక్ష్మి దంపతుల మృతదేహాలు పోస్టుమార్టం అనంతరం శుక్రవారం సాయంత్రంఅయినంపూడి డ్రైన్.కట్టపై గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు.

పల్లపు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-కూచిపూడి : గురువారం చీకటి పడినప్పటినుంచి రాత్రి పొద్దుపోయే వరకు రెండు సెంటీమీటర్ల కు పైగా కురిసిన వర్షం తో పాటు శుక్రవారం కూడా చెదురు మదురుగాపడుతున్న జల్లులతోరహదారులు జలమయమయ్యాయి. గోతులలో నిలబడిన నీరు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మండలంలో 21 గ్రామాలలో ఇదే పరిస్థితి ఉంది. కూచిపూడి లోని బార్లపూడి రోడ్ లో బస్టాండ్ ఔట్ గేటు వద్ద గల గోతులలోవిపరీతంగా వర్షపునీరు నిలబడటంతో వాహనదారులను భయభ్రాంతులను చేసాయి. బస్టాండ్ లోంచి బయటకు వస్తున్న బస్సులు సైతం ఇబ్బందులు పాలు అయ్యాయి.

హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పోలీస్ శాఖలో శ్రమ దోపిడీకి గురవుతున్న హెూంగార్డులకు వెంటనే ఉద్యోగ భద్రత కలిగించాలని కృష్ణా జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం మచిలీపట్నంలో లంకిశెట్టి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన హెూంగార్డు పరిస్థితి మారకపోవడం శోచనీయం అన్నారు. ఒక హెూంగార్డు మరణిస్తే జిల్లాలో హెూంగార్డులు అందరూ ఒక రోజు జీతాన్ని చనిపోయిన హెూంగార్డు కుటుంబానికి ఇవ్వడం జరుగుతుందని బాలాజీ అన్నారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 25% హెూంగార్డ్ లుకి ఇవ్వాలని, హెూంగార్డులు కనీసం వేతనం 25 రూపాయలకు పెంచాలని బాలాజీ డిమాండ్ చేశారు. చనిపోయిన హెూంగార్డుకు ప్రభుత్వ పరంగా ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భద్రత కల్పించాలని బాలాజీ అన్నారు. 10 సంవత్సరాలకు పైగా పనిచేసిన హెూంగార్డులకు ఏ విధమైన పరీక్షలు లేకుండా కానిస్టేబుల్ ఉద్యోగం ఇవ్వాలని బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నుండి రాష్ట్రంలో ఏ విధమైన సంఘటన జరిగినా క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసేది హెూంగార్డులను విషయాన్ని ప్రభుత్వం మర్చిపోకూడదు. డ్యూటీలో ఉన్న హెూంగార్డులో కనీసం భోజనం ఏర్పాట్లు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో 70 శాతం పైగా పోలీస్ స్టేషన్ లలో హెూంగార్డులతోనే పోలీస్ వాహనాలు నడిపిస్తున్నారని, రోడ్డు ప్రమాదాలు జరిగితే ఆ హెూంగార్డుల కుటుంబాల బాధ్యత ఎవరిదని బాలాజీ ప్రశ్నించారు. తక్షణమే హెూంగార్డులు యొక్క సంక్షేమం కోసం ప్రభుత్వం స్పందించాలని బాలాజీ డిమాండ్ చేశారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసన దీక్షలు

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ మంత్రి కొడాలి నాని నీ మయ జిమ్మిక్కులు నమ్మె రోజులు పోయి, ప్రజలు నిన్ను పూర్తిస్థాయిలో సాగనపడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 10వ రోజు రిలే నిరహారదీక్షలను తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలు చేస్తున్న యువత నాయకులకు పట్టణా, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ గుడివాడను క్యాసీనో, గంజాయి, పేకాట తదితర వాటితో యువతను పేదదారి పట్టేలా చేస్తున్న కొడాలి నానికి నియోజవర్గ ప్రజలు గమనిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, టిఎన్ఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు జబీన్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సింగవరపు ప్రభాకర్, తెలుగు యువత టౌన్ అధ్యక్షులు రెడ్డి షణ్ముఖ, నియోజవర్గ ఉపాధ్యక్షులు దొండపాటి మహేష్, గుడ్లవల్లేరు మండల తెలుగుయువత అధ్యక్షులు అట్లూరి స్వరూప్, గుడివాడ రూరల్ మండలం తెలుగు యువత అధ్యక్షులు కర్రే వెంకటగిరి, నందివాడ మండల తెలుగు యువత అధ్యక్షులు పంది దుర్గారావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పృథ్వితేజ్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టుకార్డుల ఉద్యమం

అక్రమ అరెస్టు అయ్యి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న నారా చంద్రబాబు అండగా మేము ఉన్నమంటు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక తపాలశాఖ కార్యాలయంలోని పోస్టు బాక్స్‌లో బాబు తోనే మేమంతా అంటూ గుడివాడ నియోజకవర్గం టీడిపి నాయకులు పోస్ట్ కార్డుల ద్వారా మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణా, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, సర్పంచ్ కాకరాల సురేష్, నాయకులు కంచర్ల సుధాకర్, రామదేని వేణు, నిమ్మగడ్డ కృష్ణారావు, సింగవర ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ నాయకులు నిరసన

విశాలాంధ్ర-పమిడిముక్కల: చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఎస్సీ సెల్ నాయకులు తో పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా నిరసన దీక్ష చేపట్టారు.శుక్రవారం వీరంకిలాకు ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదినారాయణ చింతపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వర్ల మాట్లాడుతూ జగన్ రెడ్డి చంద్రబాబు పై కక్ష సాధింపు చర్యలు తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతకాదని చంద్రబాబు యువత కు ఉద్యోగాలు ఇస్తే వైసిపి ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. సదరు కార్యక్రమంలో బాబు తోనే మేము నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రసన్న కార్యదర్శి నాని మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాస రావు కార్యదర్శి కె.బాబ్జి పమిడిముక్కల, మర్రివాడ సర్పంచ్ లు యం.సునీత,వి.ఫ్రాన్సిస్ తెదేపా సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాస రావు వై.రాజేంద్ర ప్రసాద్ వీరంకి గురుమూర్తి పలువురు నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అరాచక పాలన సృష్టిస్తున్న వైసీపీ : కాగిత

విశాలాంధ్ర-పెడన : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సృష్టిస్తుందని పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కృష్ణ ప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ. వేద వ్యాస్, రిలే దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో సైకో జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లోసత్యం,న్యాయం, ధర్మం పూర్తిగా కోల్పోయినట్లు అనిపిస్తుందని, అరాచక పాలన సృష్టిస్తున్న వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు సాధనబోయిన ఏడుకొండలు పార్టీ అధ్యక్షులు శలపాటి, ప్రసాద్ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖయ్యూం, వెహికల్ సెల్. కార్యదర్శి రంగనాథ్ పార్టీ క్లస్టర్ యూనిట్లు ఇన్చార్జి లు ముఖ్య నాయకులు తదితరులు రిలే దీక్షలో పాల్గొన్నారు.

ఉర్దూ అకాడమీ అకౌంట్‌లో ఉన్న నిధులు గోల్‌మాల్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఉర్దూ అకాడమీలో కరెంట్ అకౌంట్‌లో ఉన్న 38 నుండి 40 లక్షల రూపాయలను ఉన్నతాధికారుల ఆమోదం లేకుండానే ఖర్చు చేసిన ఉర్దూ అకాడమీ డైరెక్టర్,సెక్రెటరీ అయూబ్ హుస్సేన్‌పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి డిమాండ్ చేశారు.శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉర్దూ అకాడమీకి నిధుల కొరత ఉందని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ కేంద్రాలకు సరైన సమయంలో అద్దెలు కూడా చెల్లించని పరిస్థితి ఉండంగా అయూబ్ హుస్సేన్ అప్పటి చైర్మన్ నదీమ్ అహ్మద్ అండతో నిధులను గోల్‌మాల్ చేశారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు.అకాడమీ ఉద్యోగస్తులు జీతాలు పెంచమని కనీసం పే స్కేల్ అమలు చేయమని మంత్రులకు మొర పెట్టుకోవడం జరిగిందని అయితే అధికారులను కలవటం కూడా కొంతమందికి ఇష్టం లేక యూనియన్ నాయకులపై అవినీతి ఆరోపణలు చేయటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అధికారులు,బోర్డు డైరెక్టర్లు ఉద్యోగస్తులకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమితి పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ సిరాజ్,షేక్ షాకీర్,నగర కన్వీనర్ షేక్ యాసిన్ పాల్గొన్నారు.

ప్రత్యేక సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ఆమోదించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అధికారంలోకి వచ్చిన100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మాదిగల నమ్మించి మోసం చేసిందని ప్రస్తుతం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని ఇందులో అయిన వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమోదించాలని ఎన్‌టిఆర్ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కూచిపూడి సత్యం మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ధర్నాచౌక్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలుపైగా గడుస్తున్న ప్రధాని మోదీ మాదిగలకు ఇచ్చిన హామీని అమలు ఉద్దేశం కనబడటం లేదన్నారు. మాదిగలను మోసం చేయటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఇటు వంటి పరిస్థితుల్లో మాదిగలు తమ చిరకాల వాంఛను నెరవేర్చుకోవడానికి సమయతమవుతున్నాం అన్నారు.అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్‌టిరాం జిల్లా ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో నగరఅర్బన్ కన్వీనర్ లింగాల నరసింహులు మాదిగ, యద్రాతి నాగమల్లేశ్వరరావు, మంద పిచ్చయ్య, గంటేటి సుజాతనాయుడు, కలికల సైదులు మొండితొక విజయ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-గంపలగూడెం : వేణుగోపాలస్వామి దేవాలయంలో జరిగే నిత్యాన్నదానానికి దంపతులు శుక్రవారం రూ.లక్ష ఆలయ అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీరామ వరప్రసాదరావుకు అందజేశారు. హైదరాబాద్, కొండాపూర్ వాస్తవ్యులు బి సాంబశివరావు- లీలావతి దంపతులు రూ.లక్ష విరాళంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్‌కు శుక్రవారం అందజేశారు. విరాళం ఇచ్చిన దంపతులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం వారికి అర్చక బృందం సంప్రదాయబద్ధంగా సత్కరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

పన్ను బకాయిలు సకాలంలో చెల్లించాలి

నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాలు, నీటి, డ్రెయినేజి, వాటర్ మీటర్ పన్నులను మొదటి అర్ధ సంవత్సరం ముగుస్తున్నందున సకాలంలో బకాయిలు చెల్లించాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నగర పాలక సంస్థ సర్కిల్స్ పరిధిలో, సచివాలయాల పరిధిలోని అన్ని క్యాష్ కౌంటర్లు శెలవు రోజులైన 24, 28 రోజున ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. కావున పన్ను చెల్లించాల్సిన వారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

25న పోరాటాల సూరీడు సూర్యదేవర నాగేశ్వరరావు 8వ వర్ధంతి సభ

విశాలాంధ్ర-నందిగామ: భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేతగా పేదల పక్షాన అలుపెరుగని పోరాటాలు చేసిన పోరాటాలు సూరీడు, అమరజీవి కామ్రేడ్ సూర్యదేవర నాగేశ్వరరావు 8వ వర్ధంతి సభ ఈ నెల 25న నందిగామలో చంద్ర రాజేశ్వరరావు భవనం వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి, రైతుసంఘం జిల్లా కన్వీనర్ చుండూరు సుబ్బారావు తెలిపారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవనంలో శుక్రవారం వర్ధంతి సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యదేవర విద్యార్థి దశలో కమ్యూనిస్టు ఉద్యమాల్లోకి అడుగుపెట్టి కార్యకర్త స్థాయి నుంచి అంచలంచలుగా రాష్ట్రస్థాయి బాధ్యలను సమర్థవంతంగా నిర్వహించి మన్ననలు పొందారు. తొలితరం కమ్యూనిష్టు నాయకులతో కలసి భూ పోరాటాల్లో అడుగులు వేసిన ఆదర్శ కమ్యూనిష్టు, నేటితరం యువతలోనూ ఉద్యమ స్ఫూర్తిని రగిల్చారు. యువజన ,రైతు ఉద్యమాలకు సుదీర్ఘకాలం భాద్యతలు నిర్వహించారు. పెద్దల్లో పెద్దగా, యువకుల్లో యువకుడిగా అన్ని రాజకీయ పార్టీల నాయకులకు పెద్దగా నిలిచిన సూర్యదేవర మరణం ఈ ప్రాంతం ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతుంది. జిల్లా ఓ సీనియర్ రాజకీయ వేత్తను కోల్పోయి 8 సంవత్సరాలు అవుతుందంటే నమ్మశఖ్యంగా లేదని భావనలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

కష్టజీవుల హక్కులకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శ కమ్యూనిష్టు సూర్యదేవర 1970లో చల్లపల్లి ఏరియాలో పార్టీ ఓల్‌టైమర్‌గా అప్పటి జిల్లా కార్యదర్శి మాలంపాటి బాలబాస్కరరెడ్డి నేతృత్వంలో పనిచేసి 1972లో నందిగామ ఏరియాకు వచ్చారు. అప్పుడే ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1974లో కంచికచర్లలో జరిగిన నందిగామ తాలూక పార్టీ మహాసభలో తాలూకా పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అప్పటి నాయకులు అచారి, దాసరి అంకమ్మరావు, పెన్నా రాధాకృష్ణమూర్తి, జల్లి ఏసోబు, వట్టికొండ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో వారి సలహాలు పాటిస్తూ ఉద్యమంలో బాగా చొచ్చుకొని వెళ్ళి పార్టీ పెరుగుదలకు నిరంతరం కృషిచేశారు. 1973లో జనసేవా దల్ క్యాంపులు నిర్వహించారు. నందిగామ ప్రాంతంలో సీపీఐ బలోపేతం చేయడంలో సూర్యదేవర కృషి ఎనలేనిది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ పార్టీ పటిష్టతను మరింతగా పెంచుతూ ముందుకు సాగారు, ఇదేసందర్భంగా 1989లో పార్టీ జిల్లా సెక్రటేటరీ సభ్యులుగా 2007 పార్టీ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, 2012లో సీపీఐ కంట్రోల్ కమీషన్ బోర్డు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అంతకుముందే రైతుసంఘం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేశారు. దాదాపు అర్ధశతాబ్దం పాటు పార్టీకోసం నిరంతరం ఎన్నో వడిదుడుకులు ఎదుర్కొంటూ ఈ ప్రాంతంలో పార్టీకి గట్టి పునాది వేయటంలో సూర్యదేవర కృషి చెప్పవలన కానిది, అప్పటినుంచి ఇప్పటివరకు తన జీవితాన్ని పార్టీకోసం అర్పించిన ఆదర్శ కమ్యూనిష్టు సూర్యదేవర లేడనే విషయాన్ని ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

ప్రభుత్వ వైఫల్యాలు ఆదర్శ కమ్యునిస్టు సూర్యదేవర నాగేశ్వరరావు ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఈ నెల 25 సోమవారం నందిగామ పాతబస్టాండ్ సెంటర్ నుంచి రైతుపేట చంద్ర రాజేశ్వరరావుభవన్ వరకు ప్రదర్శన జరుగుతుందని స్మారకోపన్యాసం సీఆర్ భవనం వద్ద జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్, కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్, సీనియర్ నాయకులు వాళ్ళంకొండ బ్రహ్మం, వట్టికొండ చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు ప్రకాష్‌రావు, ఎనిమిదవ మన్యం నారాయణరావు, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, తదితరులు పాల్గొంటారని తెలిపారు. రైతాంగ సమస్యలు ప్రభుత్వాల వైఫల్యం అనే అంశంపై ప్రసంగిస్తారని అన్నారు. సూర్యదేవర నాగేశ్వరరావు కుటుంబసభ్యులు తదితర రాష్ట్ర, జిల్లా, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రాజేంద్రబాబు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టా చామంతి, మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు పాల్గొన్నారు.

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థలోని వివిధ వార్డుల్లో కాళీగా ఉన్న 107 వార్డు వలంటీర్ పోస్టుల ఎంపికకు అర్హులైన నిరుద్యోగుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వార్డు వలెంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి ఉతీర్ణులై ఉండాలని, ఈ ఏడాది సెప్టెంబర్ 20వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండి, 35 ఏళ్ళలోపు వారై ఉండి నగర పరదిలో మాత్రమే నివసించే వారు మాత్రమే అర్హులని తెలిపారు. వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు అదనపు కమిషనర్ లేదా స్పెషల్ సెల్ ఫోన్ నెంబర్ 8185933187లో సంప్రదించాలని తెలిపారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

'అభిలషణీయ బ్లాక్'కి ఏర్పాట్లు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈనెల 30వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రారంభించనున్న అభిలషణీయ బ్లాక్ పథకం చింతన్ షివిర్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. అభిలషణీయ బ్లాక్ పథకంలో ఎంపిక చేసిన ఇబ్రహీంపట్నం మండలంలో పర్బువల్‌గా ప్రారంభించనున్న పథకం ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి పంచాయితీరాజ్; ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన పత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభిలషణీయ బ్లాక్ పథకంలో పలు కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అక్టోబర్ 3న సంపూర్ణ స్వస్థ్య-ఏక్ సంకల్ప్‌లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాల వద్ద ఇమ్యూనైజేషన్ డ్రైవ్, నిర్భయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు. 4వ తేదీన అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ మేళా, 5న గ్రామ పంచాయితీల్లో పారిరశుధ్యం, స్వచ్ఛత కార్యక్రమాలు, 6న పంచాయితీ భవనంలో వర్క్ షాపులు, సెమినార్‌లు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ ప్రదర్శనలు, వ్యవసాయ పర్యటనలు పార్మ్-టు టేబుల్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 7వ తేదీన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో డిజిటల్ అక్షరాస్యతపై వ్యస రచన, పెయింటింగ్ పోటీలు, 8న పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన, ఆర్థిక అక్షరాస్యత, ఈ కామర్స్ కార్యక్రమాలు, 9న వ్యవసాయ ఉత్పత్తులతపై ప్రదర్శనలు ఉంటాయని ఆయా రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన సత్కార కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏరాపట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అతిది సింగ్, ఎంపీడీవోలు బీవీ.రామకృష్ణనాయక్, పాలడుగు జ్యోత్స్న పాల్గొన్నారు.

డయల్ యువర్ సీపీకి 10 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): డయల్ యువర్ పోలీస్ కమిషనర్‌కు 10 ఫిర్యాదులు అందాయి. డయల్ యువర్ సీపీ కి కేటాయించిన 0866-2490613 అనే నెంబర్ కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమీషనర్‌కు బాధితులు తెలియజేశారు. వీటిలో ట్రాఫిక్ సమస్యల గురించి, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థికనేరాలు, సివిల్ తగదాలు తదితర 10 కాల్స్ చేయగా సీపీ కాంతి రాణా సంబంధిత పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ. మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీపీ కాంతి రాణా మాట్లాడుతూ డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేసేందుకు, పోలిసుల పట్ల విశ్వాసాన్ని కల్పించుటకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని తెలియజేశారు.

విద్యుత్ వాహనాలను వాడుదాం
విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదాచేద్దాం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విద్యుత్ వాహనాలను వాడి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయటంతో పాటు కాలుష్య నియంత్రణకు కృషి చేద్దామని నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. ఇండియన్ స్వచ్ఛ్ లీగ్ 2.0 భాగంగా కాలుష్య నియంత్రణకు కార్-ఫ్రీ డే సందర్భంగా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎలక్ట్రిక్ వాహనాలను అందరు ఉపయోగించాలన్నారు. మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు, ప్రజలకు పర్యావరణహిత జీవనశైలిపై పర్యావరణ అనుకూలమైన రవాణా విధానాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. వాయు కాలుష్యానికి కారణమయ్యే కర్బన ఉద్గారాల వినియోగంపై ప్రజలంతా చైతన్యం కలిగి పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు వాయిదాల పద్ధతిలో విద్యుత్ ద్విచక్ర వాహనాలు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు స్టేట్ నోడేల్ ఏజెన్సీగా ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థవారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పథకంలో ఏ విధమైన ముందస్తు డబ్బులు కట్టాల్సిన అవసరం లేదని దరఖాస్తు చేసుకునేందుకు, మరిన్ని వివరాలకు ఇవీ-పోర్టల్లో చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు శకుంతల, కేవీ.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, మేనేజర్ బీ.శ్రీనివాస్‌రావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి త్వరగా తొలగించాలి
దుర్గగుడి పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మట్టి త్వర్వగా తొలగించాలని దుర్గగుడి పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు అన్నారు. శుక్రవారం దుర్గగుడి దిగువన మట్టి తొలగిస్తున్న పనులను ఆయన పరిశీలించి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవికి పలు సూచనలు చేశారు. అనంతరం గుణదలలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సిబ్బంది వసతి గృహ సముదాయంలో వినాయక చవితి మహోత్సవంలో భాగముగా వినాయక స్వామి వారి నిమజ్జన కార్యక్రమములో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు స్వామివారి ప్రసాదాలు అందజేశారు.వసతి గృహ సముదాయంలో ఉన్నటువంటి సిబ్బందిని పలకరించి, గృహాలను సందర్శించి అభిప్రాయాలును అడిగి తెలుసుకున్నారు.

కిషోర్ బాలికలకు పోషణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నందిగామ మున్సిపల్ కార్యాలయం పరిధిలో అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం కిషోర్ బాలికల కు పోషణ పై మహా అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిడిపిఓ భాగ్య రేణుక ఆధ్వర్యంలో కిషోరి బాలికలకు రక్తహీనత గురించి వివరించారు. పౌష్టికాహారం చిరుధాన్యాల ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం కిషోర్ బాలికల అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిషోర్ బాలికలతో అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ కృష్ణకుమారి సూపర్వైజర్ కరుణ సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వినతుల వెల్లువ

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 70 అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు. శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కార్యలయంలో జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ ఢిల్లీ రావు సబ్ కలెక్టర్ లు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 70 అర్జీలు రాగా వెంటనే పరిష్కరించవలసినదిగా ఆయా శాఖలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ పాలడుగు జోత్స్న మండలంలోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కార దిశగా కలెక్టర్ ఆదేశించడంతో ఎంపీపీ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తాహాసిల్దార్, అన్ని శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు

రూ.1.51 కోటితో గణనాధునికి అలంకరణ

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ పట్టణం వాసవి మార్కెట్లో 41వ గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం గణనాధుడిని రూ.1.51 కోటి కరెన్సీ నోట్లతో అలంకరించారు. వేదమంత్రోచ్చారణ నడుమ గణనాధునికి హిరణ్యం విశేష అర్చనలు మహాలక్ష్మి హెూమాధి క్రతువులు నిర్వహించారు.

జీపీఎస్‌ను క్యాబినెట్ ఆమోదించటం ఉద్యోగులను మోసం చేయటమే

విశాలాంధ్ర-కంచికచర్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004వ సంవత్సరం నుండి అమలవుతున్న కాంట్రిబూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేయడంపై ముఖ్యమంత్రి మాట తప్పి క్యాబినెట్ సమావేశంలో జిపిఎస్‌ను ఆమోదింపజేయటం, 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లను మోసం చేయటమేనని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్షుడు వేముల బిక్షమయ్య ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

చిరుధాన్యాలపై అవగాహన

విశాలాంధ్ర-పెనుగంచి ప్రోలు : మండల కేంద్రం అయిన పెనుగంచి ప్రోలులో పోషహా రమాసోత్స వాల లో భాగంగా శుక్రవారం చిల్లకల్లు సీడిపిఓ. లక్ష్మి భార్గా వి. సూపర్ వై జ ర్ ఉ షా ఆదేశాల మేర కిషోరీ బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సూపర్ వైజర్ ఉషా మాట్లాడుతూ చిరుధాన్యాలై న రాగులు. సజ్జలు.కొర్రలు. అరికెలు.సాములు. జొన్నలు. మొదలగు దాన్యములు పిల్లలకు రోజు వారి ఆహారంలో ఉపయోగించాలని పిల్లలకు వివరించారు. వాటి ని వాడటం వలన కలిగే ప్ర యె జనాల తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లు.ఎం ఎస్ కె లు. కిషోరీ బాలికల పాఠశాల టీచర్సు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

నూజివీడు కోర్టుకు నిందితులు

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం, ఉటుకురులో ఈ నెల 14 వ తేదీన జక్కుల వంశీ అనుసతన్ని తన భార్య ప్రేమించిన వ్యక్తితో మాట్లాడుతుందని చెప్పగా అతని అత్తమామలు, భార్య కలిసి వంశీని తిట్టడంతో పురుగుమందు తాగి చనిపోయిన కేసులోని ముద్దాయిలు రవి, కోటేశ్వరి, అఖిల ప్రేమించిన వ్యక్తి శ్రీకాంత్‌ను గంపలగూడెం ఎస్సై రాంబాబు వారి స్వగ్రామమైన తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, బోనకల్లు మండలం, రవినూతలలో వారి ఇంటి వద్ద అరెస్ట్ చేసి నూజివీడు షబ్ జైలుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.25-9-2023 సోమవారం ఉ॥ 11 గం॥లకు గవర్నరుపేట బ్రాంచి నందు 6.00 గ్రాములు మరియు ప్రకాష్‌నగర్ బ్రాంచి నందు 542.00 గ్రాములు మరియు రామవరప్పాడు బ్రాంచి నందు 89.00 గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా హెడ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయి నందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి వుంటుంది. నిబంధనల కొరకు దయచేసి మా హెడ్ ఆఫీసు నందు సంప్రదించగలరు.

H.O.అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 59-2-1/2, మొదటి అంతస్తు,
అమ్మ ఫంక్షన్ హాల్, అశోక్‌నగర్, విజయవాడ-10.
సెల్: 88851 22377

లెప్రా సొసైటీ అవగాహన

విశాలాంధ్ర-వత్సవాయి : దబ్బాకుపల్లి గ్రామ సచివాలయంలో బోధ మరియు కుష్ఠ వ్యాధిగ్రస్తులు నిమిత్తం లెప్రా సొసైటీ వారి చే క్యాంపునిర్వహించారు ఈ క్యాంపు లో గ్రామానికి చెందిన 20 మంది పేషెంట్లు హాజరు అయినారు. వారికి అవసరం అయిన మెడిసిన్ కట్టు గుడ్డలు ఇవ్వటం జరిగినది పేషెంట్లు తీసుకోవలిసిన జాగ్రత్తలు తెలియజేశారు అవసరం అయిన వారికి కొలతలు తీసుకుని తర్వాత వారికి స్పెషల్ చెప్పులు ఇవ్వటం జరుగుతుంది, ఈ కార్యక్రమము ఏఎన్ ఏం సునీత , ఆషా కార్యకర్తలు , సచివాలయం సిబ్బంది మరియు శ్రేయస్సు సిబ్బంది పాల్గొన్నారు.

1400 ఓటర్లు దాటితే మరో పోలింగ్ కేంద్రం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని కొత్తగా ఏర్పాటు చేయాల్సిన పోలింగ్ కేంద్రాలతో పాటు ప్రస్తుత కేంద్రాల్లోనూ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 1400 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల బూత్ స్థాయి అధికారులతో కలిసి నగరంలోని 29వ డివిజన్ మధురానగర్‌లోని తూనుగుంట రామాదేవి ఎలిమెంటరీ స్కూల్, శ్రీ వెంకటేశ్వర శివరామకృష్ణ ముదిరాజ్ కళ్యాణ మండపం, నగర పాలక సంస్థ కళ్యాణ మండపం, శాతవాహన కాలేజీ, 27వ డివిజన్‌లోని సాంబమూర్తి రోడ్డు, గులాబి తోటలోని 199, 200 సచివాలయాలు తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ఆయన పర్యటించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు అక్కడ ఉన్న అవకాశాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో 1400 ఓటర్లు దాటితే మరో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి సూచనలపై ఏ పోలింగ్ కేంద్రంలో నిబంధనలకు మించి అధికంగా ఓటర్లు ఉన్నారో గుర్తించి సమాచారాన్ని అందించాలని అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను ఆదేశించారు. ఓటర్లు, ఎన్నికల సిబ్బంది భద్రతపై ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు, విద్యుత్తు సౌకర్యాలు ఉన్న భవనాలను మాత్రమే పోలింగ్ కేంద్రాల ఎంపికకు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కేంద్రాలకు ఏమైనా మరమ్మతులు చేయాల్సి ఉన్న పక్షంలో ముందుగానే గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, ఎన్నికల బూత్‌స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE : VIJAYAWADA
I.A.No.1324 of 2019
In
O.S.No.19 of 2016

Between
Koramatla Shiva Prasad - **Petitioner/Plaintiff**
And
Koganti Jagannadhara Rao @ Jaggaiah & Others - Respondents/Defendants

Respondents 5 to 8:
5. Koganti Koteswara Rao, S/o Late Subba Rao, Guntupalli Village, Ibrahimpa tnam Mandal, Krishna District,
6. Chigurupati Lakshmi Bayamma, D/o. Late Subba Rao, Hindu, Gollapudi Village, Vijayawada Rural Mandal, Krishna District,
7. Yarlagadda Ranganayakamma, D/o Late Subba Rao, Guntupalli Village, Ibrahimpatnam Mandal, Krishna District,
8. Vadlamudi Kasturi, D/o Late Subba Rao, Gollapudi Village, Vijayawada Rural Mandal, Krishna District.

Please take notice that the petitioner filed the petition to pass orders to add the **2 to 8** respondents as **2 to 8** defendants as shown in the petition as legal representatives of the deceased defendant and the petition stands posted on **09-10-2023 at 10-30 A.M.** either in person or to engage an Advocate. If you fail to attend before the Honorable Court on that day the matter will be decided in your absence.

(By the Honorable Court order)

Vijayawada, Dt.23-09-2023 — **M.Adinarayana Rao,** Advocate, Vijayawada-2

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE : VIJAYAWADA
I.A.No.1323 of 2019
In
O.S.No.19 of 2016

Between
Koramatla Shiva Prasad - **Petitioner/Plaintiff**
And
Koganti Jagannadhara Rao @ Jaggaiah & Others - Respondents/Defendants

Respondents 5 to 8:
5. Koganti Koteswara Rao, S/o Late Subba Rao, Guntupalli Village, Ibrahimpa tnam Mandal, Krishna District,
6. Chigurupati Lakshmi Bayamma, D/o. Late Subba Rao, Hindu, Gollapudi Village, Vijayawada Rural Mandal, Krishna District,
7. Yarlagadda Ranganayakamma, D/o Late Subba Rao, Guntupalli Village, Ibrahimpatnam Mandal, Krishna District,
8. Vadlamudi Kasturi, D/o Late Subba Rao, Gollapudi Village, Vijayawada Rur al Mandal, Krishna District.

Please take notice that the petitioner filed the petition to pass orders to set aside the abatement orders dated **08-11-2019** and the petition stands posted on **09-10-2023 at 10-30 A.M.** either in person or to engage an Advocate. If you fail to attend before the Honorable Court on that day the matter will be decided in your absence.

(By the Honorable Court order)

Vijayawada, Dt.23-09-2023 — **M.Adinarayana Rao,** Advocate, Vijayawada-2

మహారాజశ్రీ విజయవాడ 12వ అదనపు జిల్లా కోర్టులో
O.S.NO: 245/2015 IA NO: 137/2021

బిట్వీన్ :
కోరాడ వెంకట నాగేశ్వరరావు తండ్రి గురువులు, డోర్ నెం :5-4-11, జంకా రామకృష్ణ వీధి, చిట్టినగర్ విజయవాడ - 520001 **- పిటిషనరు**
మరియు
శ్రీమతి చంద్రసరళ, భర్త బాబురావు డోర్ నెం: 24- 24-18, రజకవీధి, దుర్గాపురం, విజయవాడ - 520003 **- రెస్పాండెంట్**

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తము **ది.19-10-2023వ** తేదీకి ఉదయం **10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట వాయిదా అయి వున్నది. కావున మీరు స్వయముగా గానీ, లేక న్యాయవాది గాని ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

విజయవాడ 22-9-23

ధారా సత్యనారాయణ
పిటిషనరు తరపు న్యాయవాది
గోపాలరెడ్డిరోడ్డు, గవర్నరుపేట
విజయవాడ -520002,
సెల్ : 9440320435

మానవ మనుగడ పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మానవ మనుగడ పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని జనశిక్షణ సంస్థాన్ ఛైర్మన్ డాక్టర్ విద్యాకన్నా పేర్కొన్నారు. స్థానిక నాస్తిక కేంద్రంలో గోరా సైన్సు సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ అవగాహన సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి పర్యావరణ పరిస్థితులను అర్థం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ నడవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఓజోన్ పొర క్షీణత గ్లోబల్ వార్మింగ్‌కు దారి తీస్తోందని, వాటి పరిణామాలు మనందరం అనుభవిస్తున్నామని తెలిపారు. గోరా సైన్సు సెంటర్ డైరెక్టర్ జీ.నియంత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. ఓజోన్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు విజయవాడ ఇన్నర్‌వీల్ సభ్యులు సరోజ, రాధిక మణిప్రభ, గ్రీష్మ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రశ్మీ, డాక్టర్ మారు పాల్గొన్నారు.

టాటా గ్లూకో ప్లస్ ను అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రాంతీయ స్పాన్సర్ అయిన టాటా గ్లూకో ప్లస్, ఆ మార్కెట్ కోసం కంపెనీ అభివృద్ధి చేసిన కొత్త స్పోర్ట్స్ డ్రింక్, టాటా గ్లూకో స్పోర్ట్స్ డ్రింక్ ను విడుదల చేశారు. ఈ భాగస్వామ్యం ఎఎఫ్ఎతో ఒప్పందంలో భాగంగా వినియోగదారు అనుభవాలను మెరుగుపరచడంలో, మరింత చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడంలో టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్ నిబద్ధతను ఏకీకృతం చేస్తుంది. టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్, అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ మధ్య ఈ భాగస్వామ్యం భారతదేశంలో ఎఎఫ్ఎ వాణిజ్య విస్తరణ తర్వాత 2021 ప్రారంభంలో మొదలైంది.

ఆటోమోటివ్ అత్యాధునిక సర్వీస్ కేంద్రం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎంపీఎల్) ఆంధ్రప్రదేశ్‌లోని రేణిగుంటలో తన అత్యాధునిక సర్వీసు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా ఆరు రాష్ట్రాలలో విస్తరించిన 104 సర్వీస్ టచ్ పాయింట్ల విస్తృతమైన నెట్ వర్క్ తో అశోక్ లేలాండ్ సంస్థకు సంబంధించిన అతి పెద్ద డీలర్లలో ఆటోమోటివ్ ఒకటి. ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ఈ ప్రాంతంలోని వినియోగదారులకు అసాధారణ రీచ్, సేవలను అందించడంలో తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

కిషోర్ బాలబాలికలకు అవగాహన ర్యాలీ.

విశాలాంధ్ర-కంచికచర్ల: కిషోర్ బాలికలు ప్రతిరోజు వారు తీసుకునే ఆహారంలో ఆకుకూరలు తీసుకోవడం ద్వారా రక్త హీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చునని కంచికచర్ల ఐసిడిఎస్ సూపర్వైజర్ కరీమా తెలిపారు. పోషణ విలువల లో భాగంగా శుక్రవారం మొగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో కిషోర్ బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషోర్ బాలికలు జంక్ ఫుడ్ తీసుకోవడంపై ఆసక్తి కనబరుస్తున్నారని ఆరోగ్యాన్ని మంచిది కాదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిరుధాన్యాలు ప్రతిరోజు ఆహారంలో చేర్చడం ద్వారా రక్తహీనతకు గురి కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని అన్నారు. అనంతరం బాలబాలికలతో మానవహారం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు రాయపాటి

విశాలాంధ్ర-వత్సవాయి : ఈనెల 20వ తేదీన గుడివాడ స్టేడియంలో 67వ స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో మండల కేంద్రమైన వత్సవాయి లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న రాయపాటి సాధు సుందర్ సింగ్ ఆల్ రౌండర్ గా ప్రతిభ కనబరిచి ఉమ్మడి కృష్ణా జిల్లా తరఫున ఎంపిక కాబడి 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆర్ అశోక్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు మార్కపూడి బాబురావు విద్యా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

అవినీతి జరిగితే సిమెన్స్ సంస్థను వైసీపీ ప్రభుత్వం, సీఐడీ ఎందుకు ప్రతివాదిగా చేర్చలేదు...పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-విజయవాడ : స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లో అవినీతి జరిగింది అంటున్న వైసీపీ ప్రభుత్వం సిమెన్స్ సంస్థను ఎందుకు ప్రతివాదిగా చేర్చి విచారించలేదు? సిమెన్స్ సంస్థ వస్తే ఇందులో ఏం జరిగిందో, ఈ ప్రభుత్వ కుట్ర ఏమిటో బట్టబయలవుతుందని ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిజైన్ టెక్ సంస్థకు చెందిన వికాస కన్వేల్కర్ తమకు పరికరాలు అందించిన వెండార్స్ కు తాము ట్యాక్స్ లు చెల్లించామని, వాళ్లు వారి కింది వారికి చెల్లించడంలో కొంత గందరగోళం నెలకొందని, దాంతో జీఎస్టీ చెల్లింపుల సమస్య తలెత్తిందని స్పష్టంగా చెప్పటం జరిగిందన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి జీఎస్టీ చెల్లింపులు జరగలేదని 2017లో పెట్టిన కేసు నేటికీ రుజువు కాలేదని, డిజైన్ టెక్ సంస్థ తమకు పరికరాలు, సాఫ్ట్ వేర్ అందించిన 3, 4 సంస్థల్లో ఏదో ఒకసంస్థ జీఎస్టీ చెల్లింపు ల్లో సక్రమంగా వ్యవహరించకపోతే దానికి నాటి టీడీపీప్రభుత్వానికి ఏమిటి సంబంధం? అని ప్రశ్నించారు. డిజైన్ టెక్ సంస్థ తమ వెండార్స్‌కు చేసిన చెల్లింపులను ఈ ప్రభుత్వం షెల్ కంపెనీలు అని చెప్పడం ఎలాంటి విధానమో సీఐడీనే చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా నాటి టీడీపీ ప్రభుత్వం ఏపీ యువత భవిష్యత్ కోసం సమర్థవంతంగా అమలుచేసిన స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టును వైఎస్ జగన్ తన కక్షసాధింపులకు బలిచేసి కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ గా మార్చాడని విమర్శించారు. ఈ సందర్భంగా విలేకర్లు అడిగిన ప్రశ్నలపై స్పందించిన పయ్యావుల కేశవ్ స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో అంతా తామై సర్వం నడిపించిన అధికారులు ఎవరూ తప్పుచేయలేదని, రూ.370కోట్లు వెంటనే విడుదల చేయాలని చంద్రబాబునాయుడు ఒత్తిడిచేశారని ముఖ్యమంత్రి, సీఐడీ చెప్పడం విడ్డూరం అన్నారు. ఈ స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో నిజంగా తప్పు జరిగిందని భావిస్తే, కేబినెట్ తప్పుచేసిందని నిర్ధారణకు వస్తే గవర్నర్ అనుమతి తప్పనిసరి అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఈ పనిచేయలేదన్నారు. గవర్నర్ అనుమతి తర్వాతే విచారణ చేపట్టాల్సిన దాన్ని, వీళ్లకు నచ్చినట్టు చేయడం, ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి, విచారించి ఆధారాలు సంపాదిస్తామని చెప్పడం ముమ్మాటికీ కక్షసాధింపే." అని పయ్యావుల తేల్చిచెప్పారు.

ఫిర్యాదులు గడువులోగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా సంతృప్తికరమైన, స్పష్టతతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమాన్ని మరింత మెరుగుపర్చేలా బుధవారం, శుక్రవారాల్లో మండల స్థాయిలో నిర్వహించటం జరుగుతుందన్నారు. స్పందనలో సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వచ్చే అర్జీదారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యను పరిష్కారం చేయాలన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే స్పందన కార్యక్రమం ప్రజలకు మరింత చేరువుగా ఉంచాలని ప్రభుత్వం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజా వినతులను స్వీకరించే విధంగా చర్యలు చేపట్టిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీవీ.రామకృష్ణనాయక్, సర్పంచ్ పాలడుగు జ్యోత్స్న పాల్గొన్నారు.

27న విద్యారంగ సమస్యలపై మహాధర్నా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో ఈనెల 27న విజయవాడ ధర్నాచౌక్ వద్ద జరిగే విద్యార్థుల మహాధర్నాను జయప్రదం చేయాలని సంఘం జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ,రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు యు. గనిరాజు,ఎల్.రాజశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగున్నరేళ్లు కావస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు.కేజీ నుండి పీజీ వరకూ విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని దేశ వ్యాప్తంగా ఎక్కడా అమలు చేయక పోయినా మన రాష్ట్రంలో అమలు చేస్తూ పాఠశాలలను ముక్కలు చేశారని అన్నారు.సుమారు 4200 ప్రాథమిక పాఠశాలలు మూత పడ్డాయని అన్నారు.9 వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు నడుస్తున్నాయని,అయినా టీచర్ పోస్టుల భర్తీ చేయడానికి ఎందుకు డియస్సి వేయలేదని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందన్నారు.ఇంటర్, డిగ్రీ విద్యార్థులు, సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నా ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. 77 జీవోతో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యను దూరం చేశారని ఎద్దేవా చేశారు.ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపారంలా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో బి కేటగిరిలో 12 లక్షలకు, సి కేటగిరిలో 20 లక్షలకు వైద్య సీట్లను అమ్ముకోవడానికి 107,108 జీవో లను తేవడం దుర్మార్గమని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మహాధర్నాకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు పి. ప్రసన్న, ఎం. సాహితీ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబాలెం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర-మంగళగిరి : ఎర్రబాలెం డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కేంద్ర నాణ్యతా ప్రమాణాల హామీ బృందం శుక్ర వారం సందర్శిం చింది. మొదటిగా ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు చెందిన స్టాల్స్‌ను సందర్శించారు. సమావేశం నిర్వహించి ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమాచారం మొత్తం తెలుసుకున్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న 12 రకాల సేవ విభాగాలను విడివిడిగా కేంద్ర బృందం రెండు టీములుగా విడిపోయి క్షుణ్ణంగా రికార్డులు, సేవలు పరిశీలించారు. తదుపరి వైద్యాధికారులను, హెల్త్ సెక్రటరీలను, ఆశలను విడివిడిగా ప్రశ్నలు వేసి వారు అందించిన సేవలను ప్రాథమిక దశలో లబ్ధిదారులకు ఎలా చేరుతుందనే విషయం ప్రయోగా త్మకంగా చూయించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ షేక్ మొహియుద్దీన్, గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రావణ బాబు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రత్నం మన్మోహన్, స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఎర్రబాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఆరోగ్య విస్తరణ అధికారి మనోహర్, సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, స్టేట్ కన్సల్టెంట్ వాసు, డాక్టర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర- కంచికచర్ల: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కంచికచర్ల గ్రామంలో మరియు మండల పరిధిలోని గ్రామాల్లో పలు చోట్ల శుక్రవారం నాడు ఐదవ రోజు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గణపతి మండపాలలో గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసి సుందరంగా పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంచికచర్ల పోలీసు స్టేషన్ దగ్గర వాణిజ్య గణపతి కమిటీ వారు ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో శుక్రవారం నాడు స్థానిక ఎస్ ఐ సుబ్రహ్మణ్య, మహిళా ఎస్ఐ హైమవతి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 28 వ తేదీన పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 4 గంటలకు లడ్డు పాట నిర్వహించడం జరుగుతుందని సాయంత్రం 5 గంటలకు భారీ ఎత్తున కనులు మిరుమిట్లు గొలిపే విద్యుత్ లైటింగ్ తో మేళ తాళాల తో బాణాసంచా తో వినాయకుడు కంచికచర్ల పురవీధులలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా గా ఎస్ఐ లు సుబ్రహ్మణ్య హైమవతి మాట్లాడుతూ వినాయకుని 9 రోజులు పూజలు నిర్వహించి నిమర్జనం చేయడం జరిగిందని, పండగలు మన సంస్కృతి లో భాగాలన్నారు.ముఖ్యంగా వినాయక చవితి పండుగను చిన్నా,పెద్దా, పట్టణాలు,గ్రామాలు అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో వేడుకలను నిర్వహిస్తారన్నారు.విఘ్నాలు కలగ కుండా ప్రతి పనీ విజయవంతంగా పూర్తి అయ్యేందుకు మొదటగా గణపతిని పూజిస్తారన్నారు.పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,అదేవిధంగా మట్టి వినాయక ప్రతిమలనే ప్రతి ఒక్కరూ పూజించా లన్నారు.ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకుంటారని తెలియజేశారు.

కంచికచర్ల బంక్ సెంటర్ లో, వినాయక దేవాలయం లో ఈ 9 రోజులు దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం వసంత కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కంచికచర్ల పశువుల హాస్పిటల్ బజార్ వాటర్ ప్లాంట్ వద్ద, చాపా సత్యనారాయణ ఇంటివద్ద, ఫైర్ స్టేషన్ రోడ్ లో, కంచికచర్ల జాతీయ రహదారి పక్కన పోలీసు స్టేషన్ ప్రక్కన వాణిజ్య గణపతి, వసంత కాలనీల్లో, నాగలక్ష్మి అమ్మ వారి ఆలయం వద్ద, గొట్టుముక్కల రోడ్డు తోట క్రాంతి ఇంటివద్ద,పాత పోస్ట్ ఆఫీస్ వద్ద, జాతీయ రహదారిపై,తీగలు బజార్ వద్ద, ఇందిరా కాలనీలో ఉన్న వినాయకుగుడి వద్ద,జుజ్జూరు రోడ్డులో దేవిరెడ్డి శ్రీనివాసరావు 324 బజార్ లో, హనుమాన్ పేట,విజయరాణీ స్కూల్ వద్ద, బంకు సెంటర్ లో, జాతీయ రహదారి పక్కన ఉన్న వినాయకుని గుడి దగ్గర బుధవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారిని దర్శించుకున్నారు.

'కళ్ళం'లో సంకల్ప్-2023 వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరే షన్: గుంటూరు శివారులో నెలకొన్న కళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నందు జాతీయస్థాయి విద్యార్థుల టెక్నికల్ అండ్ మేనేజ్మెంట్ సదస్సు (సంకల్ప్-2023) వేడుకలు ఘనంగా ప్రారంభించామని కళాశాల డైరెక్టర్ డా.ఎం.ఉమాశంకరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ విద్యార్థులు 2500 మందికి పైగా పాల్గొని వివిధ విభాగాలలో పేపర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, హేకథాన్ (కోడింగ్ టెస్ట్) ట్రెజరర్ హంట్, మార్కెట్ మేకర్స్, బిజినెస్ క్విజ్ మొదలైన పోటీలలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఏపీఐటీఏ సీఈవో ప్రొఫెసర్ డి.వి.రామకోటిరెడ్డి విచ్చేసి ప్రస్తుత సాంకేతిక పురోగతిలో ఒక్క ఐటీ రంగంలోనే కాకుండా వివిధ పారిశ్రామిక వస్తు ఉత్పత్తి, గిడ్డంగి, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన విభాగాలలో ఐటీ ఆధారిత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు వివిధ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. టెక్నికల్, మేనేజ్మెంట్ పోటీ లతో పాటు క్రీడా విభాగాలలో చెస్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్ మొదలైన ఇండోర్ అండ్ అవుట్ డోర్ గేమ్స్ నిర్వహిస్తున్నారని సంకల్ప్ నిర్వాహకులు తెలియజేశారు. సభలో కళాశాల ఛైర్మన్ కళ్ళం మోహనరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పి.వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపల్ డా.బి.యస్.బి. రెడ్డి, సదస్సు కన్వీనర్ డా.జె.వి.కె.రత్నం, కళాశాల డీన్-ఉపాధికల్పన విభాగం డా.పి.ఎల్.మాధవరావు, ఏవో కళ్ళం నవ్య, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-గుంటూరు : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందెల రవికుమార్, కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. హామీలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దశల వారీ ఆందోళన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గుంటూరు నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ కాంట్రాక్ట్ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి అధికారం చేప ట్టారని... తిరిగి ఎన్నికలు వస్తున్నా నేటికి ఆ హామీ నెం వేరలేదన్నారు. హామీ నెరవేర్చకపోగా ఔట్‌సోర్సింగ్ కార్పొ రేషన్ ఏర్పాటు చేసి కాంట్రాక్టు కార్మికులను ఆ కార్పొరేషన్‌లో చేర్చారని, దీంతో మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించబడి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కరోనా నేపథ్యంలో విధులు నిర్వ హించిన 500 మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసు కోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు హెల్త్‌కార్డు మంజూరుకు తక్షణమే చర్యలు తీసుకోవాల న్నారు. పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఇంక్రి మెంట్లు వెంటనే ఇవ్వాలని కోరారు. కార్మికులు కష్టపడి పనిచేస్తున్నప్పటికి వారిపై పని ఒత్తిడిని పెంచడం సమంజసం కాదన్నారు. అటెండెన్స్‌ను కూడా పాత పద్ధతిలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేలా... కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసేలా ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 27న జరిగే యూనియన్ రాష్ట్ర సమితి సమావేశంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు, యూని యన్ గౌరవ సలహాదారు చినబోతుల వెంకట్రావు, ఉపాధ్యక్షులు బి.సద్గుణరావు, కోశాధికారి కోటి వీరాంజనేయులు, చల్లా మరియదాసు, మరికిపుడి భాస్కర్, జమ్మి ఏసుదాస్, శివయ్య, వాసు, కళావతి, సూర్యకుమారి, మరియమ్మ, బుజ్జి, సామ్రాజ్యం, బందారి ఏడుకొండలు, మేకల కొండయ్య, కమలమ్మ, బాలకృష్ణ, కిరణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.